ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 1 -11-2025 | పేజీలు: 16

# ఉక్కుమనిషికి ఘన నివాళి

- దేశ ఐక్యత, సమగ్రతను కాపా డే కర్తవ్యాన్ని నిబద్ధతతో కొన సాగించేందుకు పోలీసు వ్యవస్థ తమ సంకల్పాన్ని పునర్ఘటి స్తుంది
- ప్రజలు ఐక్యత శక్తిని విశ్వసిం చి, శాంతియుత సమాజాన్ని నిలబెట్టడంలో పోలీసులకు సహకరించాలి
- రన్ ఫర్ యూనిటీ పేరుతో 5కె రన్ విజయవంతం
- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా 5 కి లో మీటర్ల పరుగు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యా ర్థులు, యువత, పోలీసు సి బ్బంది అధికారులు
- పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు
- విజేతలుగా నిలిచిన మొదటి 20 మంది పురుషులకు, 5 గురు మహిళలకు ప్రశంసా పత్రా లు
- స్వాతంత్ర దేశం ఒక్క దాటిపై రావడానికి ఉక్కు మనిషి సేవ లు అనిర్వచనీయం
- ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్


10లో

# ఆకాంక్షిత బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



4లో



# మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు కార్పొరేషన్ పదవి

- సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా ఉత్తర్వులు జారీ
- పదవి చేపట్టేందుకు ప్రేమ్ సాగర్ విముఖత..
- ఆస్పత్రిలోనే కోలుకుంటున్న ఎమ్మెల్యే
- మంత్రి పదవి దక్కనందున కార్పొరేషన్ పదవి అధిష్టాన బహుమానం

6లో

# విజిలెన్స్‌లో కృత్రిమ మేధా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలి

- హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్
- విజిలెన్స్ శిక్షించే వ్యవస్థగా కాదు సంస్కరించే వ్యవస్థగా రూపుదిద్దుకోవాలి
- జీఎస్టీ రంగారెడ్డి కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస రావు
- సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖుల సందేశాలు
- రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు
- సీఎండీ ఎన్.బలరామ్




**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):**

విజిలెన్స్ లో కృత్రిమ మేధా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని అవినీతి అక్రమాలు, నేరాలను నియంత్రించే క్రమంలో విజిలెన్స్ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) ఆధారిత టాస్కోర్సుల్ను ఏర్పాటు చేస్తే పారదర్శకత, ఉత్పాదకత రెండూ గణనీయంగా పెరుగుతాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం ఉదయం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ఐదో రోజు కార్యక్రమంలో వీసీ సజ్జనార్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సమావేశానికి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ అధ్యక్షత వహించారు. సజ్జనార్ మాట్లాడుతూ, “అవినీతి, అక్రమాలు తగ్గాలంటే వ్యవస్థల్లో మౌలిక

మిగతా 6లో

# నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి







- దేశ సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** దేశ సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కొనియాడారు . ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఏక్తా దివస్ పురస్కరించుకొని శుక్రవారం మంచిర్యాల పట్టణంలో పలు కళాశాల విద్యార్థులతో నిర్వహించిన " రన్ ఫర్ యూనిటీ" ర్యాలీలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తో పాటు ,బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కూడా పాల్గొన్నారు. దేశ సమగ్రత కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వారి చేపట్టిన ఆపరేషన్ పోలో చర్యతో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యి హైదరాబాద్ కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని రఘునాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల ఎమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, అశ్విన్ రెడ్డి, మధువరపు వెంకట రమణ రావు, బియ్యాల సతీష్ రావు, ముదాం మల్లేష్, పచ్చ వెంకటేశ్వర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ లో పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమకు వచ్చిన సొమ్మును పొదుపుగా వాడుకోవాలి



**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసే పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమకు ఉద్యోగ విరమణ సందర్భంగా వచ్చిన సొమ్మును పొదుపుగా వాడుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఓ టు జిఎం సత్యనారాయణ సూచించారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం క్వాలిటీ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సూపర్డెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఇదే డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సూపర్డెంట్ గా పదవీ విరమణ పొందిన ముసిని శ్రీనివాస్ లకు శుక్రవారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆత్మీయ పదవి విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, పదవి విరమణ తప్పదని, పదవి విరమణ తర్వాత వారి కుటుంబ సభ్యులు వారి తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలని అన్నారు. సింగరేణి పదవి విరమణ రోజునే వారికి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ ను సెటిల్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉచిత వైద్యం కోసం ఇచ్చే సిపిఆర్ఎంఎస్ కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. నేడు పదవి విరమణ పొందిన మట్టపర్తి వెంకటేశ్వరరావు 30 సంవత్సరాల 10 పది నెలల పాటు సుదీర్ఘ సర్వీస్ ను పూర్తి చేశారు. శ్రీమతి లక్ష్మీ ప్రసూన- మట్టపర్తి వెంకటేశ్వరరావు దంపతులకు బోకే లు ఇచ్చి పూలమాలలు వేసి, శాలువాలతో అన్ని డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. సింగరేణి యాజమాన్యం ద్వారా సూట్ కేసు,శాలువా తో పాటు జిఎం కార్యాలయము అధికారులు సిబ్బంది కలిపి పదవి విరమణ సందర్భంగా ఇచ్చే బంగారు ఉంగరము, పళ్ళు, స్వీట్ కూడా ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పదవి విరమణ పొందిన ముసిని శ్రీనివాస్ సింగరేణిలో 38 సంవత్సరాల ఏడు నెలల సుదీర్ఘ సర్వీస్ ను పూర్తి చేశారు. శ్రీమతి పద్మ కుమారి – ముసినీ శ్రీనివాస్ దంపతులను కూడా దంపతులకు పూలమాలలు వేసి, శాలవాలతో అన్ని డిపార్ట్మెంట్ ల అధికారులు ఘనంగా సన్మానించారు. మాట్లాడిన ప్రతి ఒక్కరు సింగరేణి వారు అందించిన సేవలను ప్రసించారు వారి భావి జీవితం అమృతగుదతుల్యమైనదిగా ఉండాలని, సంపూర్ణ ఆయురారోగ్యముతో పరిపూర్ణం కావాలని భగవంతుని కోరారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఇన్చార్జి జి ఎం కే రాజేందర్, ఏఐటియుసి నాయకులు ఏం కొమరయ్య, ముస్కె సమ్మయ్య, సీఎం ఓఏ ఐ ఎస్ఆర్పి ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్చార్జి డిజిఎం పర్సనల్ ఎం రాజేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కాంతారావు, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి మిత్రబృందం కూడా నేడు పదవి విరమణ పొందిన ఇరువురికి మెమొంటోళ్లు, శాలువాలు, సీట్లు వచ్చి ఘనంగా సన్మానించారు. ఏరియా సిక్కా యూనియన్ తరపున సన్మానం..... శ్రీరాంపూర్ ఏరియాలో పదవి విరమణ పొందిన ముగ్గురు మినిస్ట్రీయల్ స్టాప్ లో ఆర్కే న్యూ టెక్ గనిలో డిప్యూటీ సుపెరిందేంట్ కనుకపూడి వెంకటేశ్వర్లు దంపతులను గని వద్ద , జి ఎం కార్యాలయం క్వాలిటీ డిపార్ట్మెంట్లో పదవీ వివరములు పొందిన అసిస్టెంట్ సూపర్డెంట్ లు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ముసిని శ్రీనివాస్ దంపతులను జి.ఎం కార్యాలయం లో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ క్లరికల్ అసోసియేషన్ (సిక్కా ) ఆధ్వర్యంలో బొకేలు ఇచ్చి, శాలువాలు పూలమాలలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీరాంపూర్ ఏరియా సిక్కా ఉపాధ్యక్షుడు కన్నం సాంబయ్య, కోశాధికారి జిల్లాల రవి, జాయింట్ సెక్రెటరీ బద్రి బుచ్చయ్య, నాయకులు నరసింహమూర్తి, బాదం వెంకటేష్, సారంగపాణి, మారుతి ,తిరుపతయ్య సత్యనారాయణ, గోసిక మల్లేష్ ,టి శ్రీనివాస్ ,నవీన్, శ్రీనివాస్, కళ్యాణి, అఖిల, అరుంధతి తదితరులు పాల్గొన్నారు .




# అధికారులకు బదిలీలు ఉండవా!ఉన్నతాధికారుల నిర్లక్ష్యం!

**మంచిర్యాల రూరల్ అక్టోబర్31 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని రెవెన్యూ శాఖలో పలు మండలాలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు 2 సంవత్సరాలు కాలం గడిచిన అధికారులు అదే కుర్చీని పట్టుకొని వేలాడుతున్నారు. పీరియడ్ ముగిసిన ఈ అధికారులను వారిపై అధికారులు ఎందుకు బదిలీ చేయడం లేదని జవాబు లేని ప్రశ్నగా మారింది.మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన బదిలీల్లో భాగంగా మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు.ఆ అధికారి విధుల్లో చేరి రెండు సంవత్సరాల కాలం గడిచిన వారిని ఎందుకు బదిలీ చేయలేదో పై అధికారులకే తెలియాలి.మందమర్రి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒక ఏడాది పైనే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.వీరు ప్రజలకు అందుబాటులో ఉండరని భూభారతిలో జరిగే రిజిస్ట్రేషన్లకు సంబంధించిన భూములను ఎంక్వయిరీ చేయడానికి మొగ్గుచూపుతున్నారు తప్పితే, ప్రజలకు కార్యాలయం నుండి పొందే కుల ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఆర్డిఓ కి రిపోర్ట్ ద్వారా సమర్పించే బర్త్ సర్టిఫికెట్ పరిశీలన,డెత్ సర్టిఫికెట్ పరిశీలనలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.చెన్నూర్ మండలంలో తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి సైతం విధుల్లో చేరి 2 సంవత్సరాల కాలం పూర్తయిందని సమాచారం.ఇదే కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి ఒకే కార్యాలయంలో రెండు సంవత్సరాల కాలం నుండి ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఒకే అధికారి సంవత్సరాల తరబడి ఒకే మండలంలో విధులు నిర్వర్తించడం వలన కొంత అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుందని రెవెన్యూ నిపుణుల అంచనా.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పీరియడ్ నిండిన అధికారులను బదిలీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

**లక్షెట్టిపేట, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):** భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీని నిర్వహించారు. స్థానిక పాత బస్ స్టాండ్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు రెండు కిలోమీటర్ల రన్ నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పటేల్ జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విజిలెన్స్‌లో కృత్రిమ మేధా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలి



**విజిలెన్స్ అంటే శిక్షించే శాఖ కాదు, సంస్కరించే శాఖగా రూపుదిద్దుకోవాలి**

**జి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కమిషనర్, జీఎస్టీ రంగారెడ్డి కమిషనరేట్**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీఎస్టీ రంగారెడ్డి కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ . జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటి ఆధునిక పరిస్థితుల్లో విజిలెన్స్ శాఖ అంటే శిక్షించే వ్యవస్థగా కాకుండా సంస్కరించే శాఖగా రూపు దిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఉద్యోగి చేయాల్సిన ప్రతీ కార్యకలాపాన్ని స్థిరంగా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఎలా నిర్వహించాలో తెలిపే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్సు ను రూపొందించాలని సూచించారు. దీనివల్ల పొరపాట్లు జరగడానికి అవకాశం ఉండదని, అలాగే అవినీతిని నిరోధించవచ్చన్నారు.

మార్పులు అవసరం. లోపభూయిష్టమైన విధానాలు అక్రమాలకు దారితీస్తాయని, కాబట్టి వ్యవస్థను పటిష్టపరచి, మంచి అలవాట్లు, పద్ధతులను అమల్లోకి తేవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. దసింగరేణి సంస్థతో తనకు 25 సంవత్సరాల అనుబంధం ఉందని పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. నేడు దేశ జీడీపీ పెరుగుదలలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఎంతో ఉందని , సింగరేణి సంస్థ యువ సీఎండీ ఎన్ బలరామ్ సారథ్యంలో పలు వ్యాపార విస్తరణ చర్యల ద్వారా గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ దిశగా మరింత వేగంగా ఎదగాలని ఆయన తన శుభాకాంక్షలను తెలిపారు. అలాగే, మార్పు స్వీకరించడంలో వెనుకబడ్డ అనేక కంపెనీలు మూతపడ్డాయని గుర్తుచేసి, సింగరేణి ఉద్యోగులు సవాళ్లను స్వీకరించి, తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. విజిలెన్స్ విభాగం ఇతర సంస్థల్లో అమలు చేస్తున్న మంచి పద్ధతులను స్వీకరించడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# దేశభక్తులమని దేశాన్ని కేంద్రములో ఉన్న ప్రభుత్వం అమ్ముతున్నది




**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** దేశభక్తులమని దేశాన్ని కేంద్రములో ఉన్న ప్రభుత్వం అమ్ముతుందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు ఆరోపించారు . ఎఐటియు పేరును నామకరణం చేసి నేటికి 106 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శుక్రవారం మంచిర్యాలలో ని సిపిఐ కార్యాలయం వద్ద ఎఐటియు జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అవిష్కరించారు .అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, బ్రిటీష్ సామ్రాజ్యవాదులు భారతదేశం వదిలి వెళ్ళాలని, పోరాడుతూనే, కార్మికులు అనేక కష్టాలకు, బాధలకు, ఆకలి, దరిద్రం, పేదరికంతో గురవుతూ వనిచేస్తున్న కార్మికులకు అండగా నిలబడేందుకు 31,అక్టోబర్ 1920 న బొంబాయి నగర నడిసముద్రంలో రహస్యంగా పడవలో సమావేశమయారని, ప్రతి సంవత్సరం ఎఐటియుసి కార్మిక వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతూ, ఎఐటియుసి అవతరణ దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. దేశ భక్తులమని దేశాన్ని కేంద్ర ప్రభుత్వం అమ్ముతున్నదని, కార్పొరేట్ వర్గాల కోసం లక్షల కోట్ల రుణాల మాఫీ ఎవరి ప్రయోజనాలకోసం ప్రస్నించారు . అదానీ కంపెనీ బాండ్ల కొనుగోలు ఎల్ఐసి ద్వారా కొనటం వేలకోట్ల రూపాయలు ఎవరి ప్రయోజనం కోసమొ బిజెపి సమాధానం చెప్పగలదా అన్నారు . 1920 లో ఎఐటియుసి ఏర్పడ్డ నాటి నుంఛి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూనియన్లు పెట్టుకొనే హక్కు కావాలని, నాటి బ్రిటీష్ ప్రభుత్వం మెడలు వంచి ప్రమాదనష్టపరిహార చట్టం 1923, 1926లో ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకునే చట్టం, వేతనాల చెల్లింపు చట్టం 1936, పారిశ్రామిక వివాదాల చట్టం 1947, కనీస వేతనాల చట్టం 1948, ఫ్యాక్టరీల చట్టం 1948, ఇయస్ఐ చట్టం 1948 (కార్మికరాజ్య బీమా), ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) చట్టం 1952, ప్రసూతి ప్రయోజనాల చట్టం 1961, బోనస్ చెల్లింపు చట్టం 1965, కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ చేయాలన్న చట్టం 1970, గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972, బాలకార్మిక నిషేధ చట్టం 1986, దుకాణాల సంస్థల చట్టం 1988, ఉద్యోగుల పదవి విరమణ పెన్షన్ పథకం 1995, భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమ చట్టం 1996, ఉపాధి హామీ చట్టం 2005 వీటితో పాటు 44 కార్మిక చట్టాలను ఎఐటియుసి అగ్రభాగాన నిలబడి పోరాటాలు, ఉద్యమాలు చేయడం ద్వారా సాధించుకో గలిగామని చెప్పటానికి ఏమాత్రం సంకోచం లేదన్నారు . ఈ చట్టాలన్నీ నేటికి అమలవుతున్నాయని, మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు లాభాలను చేకూర్చదానికి 44 కార్మిక చట్టాలను అందులో 29 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లను తెచ్చి కార్పొరేట్ అనుకూల వ్యాపారులకు కార్మిక చట్టాలను మార్చటం దుర్మార్గం అని అన్నారు . బిజెపి కి అణువంత సంబంధం లేని సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన ఈ దేశ హెూం మంత్రి గా ఆర్ఎస్ఎస్ ను ఈ దేశం లో నిషేధించాడని, కానీ సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసులం అని వీళ్ళు ఊరేగుతున్నారని, ఈ చర్యలు దేశ ఔనీత్యానికి ప్రమాదమని, ఈ అబద్ధపు ప్రచారం చేస్తూ దేశ వినాశన శక్తులు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపియి జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కలిందర్ అలీ ఖాన్,మిట్టపల్లి పౌలు,దొడ్డిపట్ల రవీందర్,కాదండి సాంబయ్య,చాడా మహేందర్ రెడ్డి,కొత్తపల్లి మహేష్,రాయమల్లు,కోడి వెంకటేష్,సర్వ శ్రీనివాస్,రమేష్,నర్సయ్య, రమేష్,నవీన్ లు పాల్గొన్నారు.




# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (రాష్ట్రీయ ఎక్త దివస్) సందర్భంగా టు కే రన్ కార్యక్రమం...

**కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో..**

**చింతలమానేపల్లి:అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ కౌటాల డి. చంద్రశేఖర్ నాయకత్వంలో,సర్దాయి వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా, జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఎక్త దివాస్) సందర్భంగా టు కే రన్ కార్యక్రమం కౌటాల మండల ప్రధాన కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కౌటాల స్టేడియం నుండి ప్రారంభమై తలోడి క్రాస్ రోడ్ వరకు సాగింది. పోలీస్ స్టేషన్ సిబ్బంది, సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ ఐక్యత, సమగ్రత అనే విలువలను ప్రజల్లో నాటడం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దివస్ జరుపుకుంటారు. భారతదేశపు ఇనుపమనిషి, దేశపు తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరుపుకుంటారు. భారత స్వాతంత్ర్యం అనంతరం 560కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాది వేసిన మహనీయుడు వారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత,ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని, ఈ విధమైన కార్యక్రమాలు దేశ సమగ్రత, సామాజిక సఖ్యతను బలపరుస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ ఐక్యత, సమగ్రత పట్ల కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి.



**మందమర్రి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ):** ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు జాతీయ ఐక్యత దినోత్సవంను భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31 న జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని పెంచడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం అని స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఏ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, కార్యాలయ సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆకాంక్షిత బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని ఆకాంక్షిత బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలంలో చేపట్టవలసిన మౌలిక వసతుల పనులపై విద్య, వైద్య-ఆరోగ్య, శిశు సంక్షేమ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, రోగులతో వచ్చే సహాయకులకు వెయిటింగ్ గదులను నిర్మించాలని, రోగులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చాలని తెలిపారు. విద్యార్థుల కొరకు పాఠశాలలలో కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగు కొరకు నీటి వసతుల కల్పన కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాలు సమావేశం అయ్యేందుకు భవన నిర్మాణాల అంచనాలు రూపొందించాలని తెలిపారు. ఆకాంక్షిత కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, తిర్యాణి మండల అభివృద్ధి అధికారి మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బస్తీ దవఖానను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఏసన్న



**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల సాయి కుంట బస్తీ దవఖానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఏసన్న శుక్రవారం ఆకస్మికంగా సందర్శించిన తగు సూచనలు, ఆదేశాలు ఇచారు . ఈ సందర్భంగా డాక్టర్ అమన్ వైద్యాధికారి , సిబ్బందితో సమీక్ష చేసి ముఖ్యంగా సమయపాలన పాటించాలని మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీ ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు . ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలలో అవగాహన కలిగించాలని, ముఖ్యంగా సాధారణ ప్రసవాలు చేయించుకోవాలని సిజేరియన్ లకు కట్టడి చేయాలని, వంద శాతం గర్భవతుల నమోదు టీకాల కార్యక్రమా లు చేయాలని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నింటిలో ముందంజ ఉండాలని, వయోవృద్ధుల కోసం పాలిటివ్ కేర్ సర్వీసులు అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా మునిసిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని దీని ద్వారా అన్ని రకాల ఆరోగ్య సేవలు అందుబాటులో రావడం జరుగుతుందని తెలిపారు .

# దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం**
- **రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు . భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ నుంచి రామగుండం మున్సిపల్ %౦% జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమీషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. జాతీయ ఐక్యత దినోత్సవం "రన్ ఫర్ యూనిటీలో" భాగంగా దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే ప్రజలందరూ ఐక్యతగా, బందు భావన కలిగి ఉండాలని, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు.

రజాకార్లను విచిన్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసిన స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగం లో నుంచి పదవి విరమణ ఎవరికైనా తప్పదు





- **శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ చిహెచ్ వెంకటేశ్వర్లు**

**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** ఉద్యోగంలో చేరిన ఏ ఉద్యోగికి అయినా కూడా పదవి విరమణ తప్పదని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ చిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు . శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో సుదీర్ఘకాలం పని చేసి శుక్రవారం పదవి విరమణ పొందిన ఫిట్టర్ ఏ. సుదర్శన చారి , జనరల్ అసిస్టెంట్ ఏ వెంకన్న దంపతులను గని ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం లో ఘనంగా సన్మానించారు. ఫీట్టర్ ఏ సుదర్శన చారి సంస్థలో 39 సంవత్సరాలు పాటు విజయవంతంగా సర్వీసింగ్ పూర్తి చేయగా, జనరల్ అసిస్టెంట్ ఏ వెంకన్న 36 సంవత్సరాల 10 నెలల సర్వీస్ పూర్తి చేశారు. ఈ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు సింగరేణి సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందుతున్న వారి అనుభవాలను , ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉద్యోగులు వారిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమకు వస్తున్న సీఎంపీఎఫ్, గ్రాట్యుటే , ఇతర సొమ్మును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఓపెన్ కాస్ట్ మేనేజర్ ఎస్ మధుసూదన్, ఎస్ ఓ జి శ్రీధర్ రావు, సీనియర్ పిఓ ఓంకార్ బాబు, కమిటీ మెంబర్ ఆర్ చంద్రమోహన్, ఫిట్ సెక్రటరీ ఎం లచ్చన్న, ఇతర అధికారులు, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి వివరములు పొందిన దంపతులకు బొకేలు, శాలువాలు ఇచ్చి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానం**

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో సుదీర్ఘకాలం పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుడు, జనరల్ అసిస్టెంట్ ఏ వెంకన్న దంపతులను తెలంగాణ బుగ్గని కార్మిక సంఘం ఓసి పిట్ కార్యదర్శి గడ్డం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఏరియా నాయకులు క్రాంతి భాస్కరరావు అసిస్టెంట్ పిట్ కార్యదర్శి జంగా రమేష్ పవన్ గడ్డం రాజ్ కుమార్ బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మనిషి స్ఫూర్తితో ముందుకు సాగాలి – సీఐ శశిధర్ రెడ్డి.

**మందమర్రి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం రాధాకృష్ణ, తహసీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతు భారత దేశాన్ని ఏకతాటి పై నిలిపిన ఘనత పూర్తిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కే సొంతం అన్నారు. వందలాది సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి దేశ సమైక్యతకు కృషి చేసిన పటేల్ నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు సర్దార్ పటేల్ గొప్పతనాన్ని, ధైర్యాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని తెలిపారు. కుల, మత, వర్గ, లింగ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో జాతీయ సమైక్యతలో క్రియాశీలకంగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఉక్కు మనిషి అందించిన ఐక్యతా స్ఫూర్తితో సమాజంలో శాంతి, సహకారం నెలకొల్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి పాఠశాల మైదానం నుండి ప్రారంభమైన 2కే రన్



ను తహసీల్దార్ సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో పట్టణ పోలీసులు, విద్యార్థులు, యువతతో పాటు పలు రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రన్ లో విజేతలైన అభిరామ్, రాజేందర్ పోలీస్ కానిస్టేబుల్, నిరంజన్ లకు సీఐ శశిధర్ రెడ్డి, జిఎం రాధాకృష్ణ, ఎమ్మార్వో సతీశ్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో నిలిచిన పలువురు క్రీడాకారులను శాలువాతో ఘనంగా సన్మానించారు.




# జిఎం దేవేందర్ ను ఘనంగా నిర్వహించిన జిఎం రాధాకృష్ణ..

**మందమర్రి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ):** ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం జిఎం ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిఎం దేవేందర్ లను జిఎం రాధాకృష్ణ ఘనంగా సన్మానించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించిన జి.దేవేందర్ బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఇతర అధికారులు జ్ఞాపికను అందజేసి శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతు ప్రతి ఒక్క అధికారికి విధి నిర్వహణలో ఒక్క ప్రాంతం నుండి మరో ప్రాంతానికి బదిలీ పై వెళ్లడం అనివార్యం అని అన్నారు. జి. దేవేందర్ జనరల్ మేనేజర్ హొదాలో ఏరియాలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జిఎం సేఫ్టీ రఘు కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దెబ్బ.. రైతుల కన్నీరు, పంటలు నీటిలో.... బాబాపూర్ రైతులఆవేదన.,

**రైతుల పంటలను పరిశీలించిన వ్యవసాయ విస్తారణాధికారి, శ్రీనివాస్..**

**జీపీ లో వచ్చి రైతులందరు కాప్స్, పి ఎం కిషన్ సమాచారం, పంట నమోదు చేసుకోవాలి..**

**చింతలమానేపల్లి:అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో బాబాపూర్ గ్రామంలో,ఏ ఈ వో,శ్రీనివాస్ పంటలను పరిశీలించారు.కుండపోత వర్షాలు రైతుల కలలను కొట్టిపారేస్తున్నాయని, కోతకు సిద్ధమైన వరి, పత్తి, పంటలు ఈదురు గాలులు, భారీ వర్షాలతో నీటిలో మునిగి, రాశు లైనవి తడిసి, కొన్ని నేలకు ఒరిగాయి.. రైతుల కష్టం నీళ్లలో కలిసిపోతుండగా వారి ఆవేదన కన్నీటితో కటకట చాలాడుతోంది. మండలంలోని అన్ని గ్రామాల్లో పరిస్థితి హృదయవిదారకం. ఆరు నెలలు నిద్రలేకుండా పంట పెంచాం. ఇప్పుడు కోతకొచ్చేసరికి ఈ వర్షాలు.. పొలం నీళ్లలో మునిగింది. తడిసిన రాశులకు మార్కెట్లో ధర రాదు.. అప్పులు తీర్చలేని దుస్థితి! అని రైతు అన్నలు గుండెలు బాదుకుంటున్నారు. పొలంలో నిలబడి చూస్తే కళ్లు తడమని ఎలా ఉంటాయి? మా కష్టం, కన్నీళ్లు ఈ వానలో కలిసిపోయాయి అని, రైతులు ఆవేదనతో చెప్తున్నారు. మండలంలో వందలాది రైతులు నష్టపోయారని స్థానికులు చెబుతున్నారు.అదేవిధంగా బ్యాంకు అప్పులు, సొంత డబ్బులు పెట్టి పంట సాగు చేశాం. ఇప్పుడు ఈ నష్టంతో ఇంట్లో ఒక్క రూపాయి లేదు. ఇక బతుకు ఎలా? అని రైతు బాధపడుతున్నారు. వర్షాలు ఆగకపోతే నష్టం ఇంకా పెరుగుతుందని రైతులు భయపడుతున్నారు. రైతు సంఘాలు



తక్షణ నష్టపరిహారం, పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోరుతూ ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మా బతుకులు పంటల మీద ఆధారపడి ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలి అని,రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు కురుస్తూనే ఉంటే, రైతుల ఆశలు మరింత నీటిలో కొట్టుకుపోతాయనే ఆందోళన నెలకొంది. అన్నదాతల ఈ గోడును ప్రభుత్వం ఎప్పుడు వింటుంది? పరిష్కారం కోసం రైతులు ఆశలతో ఎదురుచూస్తున్నారు.రైతులు పంటలు నష్టపోయినందున ఏ ఈ ఓ నుశ్రీనివాస్ ను ప్రజాజ్యోతిచింతల మానేపల్లి రిపోర్టర్లింగయ్య చరవాణి ద్వారా వివరణ కోరగా బాబాపూర్ గ్రామంలో పంటలు పరిశీలించగా దాదాపు 60ఎకరాలు వరకు నష్టంవాటిల్లిందని అన్నారు.అదే విదంగా నేడు బాబాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కాప్స్, పి ఎం కిషన్ సమాచారం, పత్తి అమ్ముటకు రైతులందరు పట్టా పాస్ బుక్ జీపీ కార్యాలయానికి వచ్చి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.

# గూడెంలో భక్తుల సందడి



**దండేపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి )** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సుమారు 183 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.




## సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ బిజేపీ జిల్లా కార్యాలయంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నీ ఘనంగా నిర్వహించరు బిజేపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని సర్ధార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రమము పేరుతో దేశం అంతట జరపాలనే నిర్ణయం మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో సర్ధార్ 150 కార్యక్రమ జిల్లా కన్వినర్ కోవ విజయ్ కుమార్ నేతృత్వంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలం వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగేలా నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అరిగేలా మల్లికార్జున్ సౌజన్యంతో ముందుగా పార్టీ కార్యాలయంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతీ కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం సర్ధార్150 యూనిటీ మార్చ్



కార్యక్రమాన్ని జిల్లా పార్టీ కార్యాలయం నుంచి మహాత్మా జ్యోతి బాపులే చౌక్ వరకు యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నినాదాలు ఇచ్చారు

# మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు కార్పొరేషన్ పదవి



**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ గా పదవి వరించింది . ఈ పదవిలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఒకవైపు ఆయన మంత్రి పదవి ఆశిస్తుండగా దానికి బదులుగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ గ నియమించడం ఒక ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. ఈ పదవికి కేబినెట్ హోదా ఉన్నా కూడా ప్రేమ్ సాగర్ రావు అంగీకరిస్తారా.. లేదా.. అనే అంశం ఉత్కంఠ గా మారింది. అయితే ఈ పదవి పట్ల అనాశక్తిని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అనారోగ్యం కారణంగా ప్రేమ్ సాగర్ రావు ప్రస్తుతం తమిళనాడులోని కోయంబత్తూర్ లో గల ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకసారి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు రాజకీయ పూర్వాపరాలను పరిశీలిస్తే.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేని సమయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బతికించడానికి ఆయన చేసిన సేవలు అంతా ఇంతా కాదు. ఎన్నో కష్టాలను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఈ సేవలను గుర్తించే మంత్రి పదవి వస్తుందని ఆశించిన ఆయనకు పార్టీకి చేయవలసిన సేవలను గుర్తించి మంత్రి పదవికి బదులు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆయనకు గౌరవాన్ని ఇచ్చింది. మంచిర్యాల ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆయన చేసిన సేవలకు కచ్చితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కుతుందని మొదటినుంచి ప్రచారం జరిగింది అయితే అనేక సార్లు రాజకీయ , సామాజిక కారణాల నేపథ్యంలో మంత్రి పదవి రాలేదు. దాంతో ఆయన అధిష్టానం పై తీవ్ర ఆగ్రహంతో ఉండడమే కాకుండా అనేకసార్లు తాడోపేడో తెలుసుకుందామంటూ సవాల్ కూడా చేశారు. ఒక దశలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసి తన మనసులోని మాటను చెప్పుకున్నారు. అయినా కూడా మంత్రి పదవి వరించలేదు . 2000 సంవత్సరంలో పిసిసి సభ్యుడిగా ఆసిఫాబాద్ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన ప్రేమ్ సాగర్ రావు కష్టపడుతూ ఒక్కొక్క మెట్టెక్కుతూ అంచెలంచెలుగా పార్టీలో పెద్ద నాయకుడిగా ఎదిగిగారు. ఆదిలాబాద్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా, ఆ తర్వాత ఆదిలాబాద్ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యుడిగా అప్పుడే మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గెలుపొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకుడిగా ఉన్నా కూడా ఆయనకు మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు, ఆయన అనునాయులు కూడా గుర్రుగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఏర్పడ్డ బిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్ల కాలంలో కూడా ఎన్ని రకాల ఒత్తిళ్లు , తాయిలాలు వచ్చినా ఆయన పార్టీ మారకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బతికించడానికి ఎంతో కృషి చేస్తూ పార్టీని మారకుండా కాంగ్రెస్ పార్టీని అట్టిపెట్టుకొని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. 2023 ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచారు. అయినా మంత్రి పదవి ఆయనను వరించలేదు. పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత తొలి సమావేశం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో జరిగింది. ఈ కార్యక్రమం పూర్తిగా విజయవంతం కావడానికి ప్రేమ్ సాగర్ రావు తన భుజం మీద వేసుకొని కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంతో కృషి చేశారు. ఆ తర్వాత ప్రస్తుత డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అప్పుడు సీఎల్పీ నేత హోదాలో ఇక్కడి జిల్లాలో చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర కార్యక్రమాన్ని కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రేమ్ సాగర్ రావు ముందుండి నడిపించి విజయవంతం చేశారు. ఇంతగా శ్రమించినా కూడా ఆయనకు మంత్రి పదవి రాలేదు. అంతముందు 2018 లో సిర్పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసే ఓడిపోగా, 2023లో మాత్రం మంచిర్యాల నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇదిలా ఉండగా కొంత కాలంగా ప్రేమ్ సాగర్ రావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టు విక్రమార్కలు ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు ఈ సందర్భంగా క్యాబినెట్ హోదా కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లుగా కూడా ప్రచారం జరిగింది. అది నేడు నిజమైంది. అయితే ఒకవైపు ప్రేమ్ సాగర్ రావు వర్గీయుల్లో ఈ పదవి రావడం పట్ల ఒక కోణం లో హర్షం వ్యక్తం అవుతున్నది. మరో కోణం లో మంత్రి పదవి తమ నాయకుని రాలేదని కూడా కాస్త కోపంగా ఉన్నారు. ఏది ఏమైనా ఈ అంశం తో కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పరిణామాలు మారనున్నాయి . ప్రేమ్ సాగర్ రావు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కారణంగా ఈ పదవి స్వీకరిస్తారా లేదా అనేది ఆయన నోటి నుంచి చెబితే గాని తెలియ రాదు. మరి ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఆస్పత్రి నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎలాంటి పరిణామాలు చేసుకుంటయో వేసి చూడాలి.

# వీధి కుక్కల బెడదతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా పరిసరాలతో పాటు పట్టణం మొత్తం, అలాగేమండలం లోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజు రోజుకు పెరుగుతోంది. కుక్కల దాడులతో ఇప్పటికే పలువురు గాయపడ్డారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు రాత్రి వేళల్లో బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఇప్పటివరకు అధికారులు లేదా ప్రజా ప్రతినిధులు పెద్దగా స్పందించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఇప్పటికైనా పట్టణం మరియు గ్రామాల్లో కుక్కల సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ మరియుపట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.






# తహశీల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్.

**జన్నారం,అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):** జన్నారం డివిజన్ తాళ్లపేట రేంజ్ లోని తపాలాపూర్ బీట్ లో శుక్రవారం రోజున తపాలపూర్ గ్రామానికి చెందిన ఎదుల చంద్రయ్య,ఒడ్డపెల్లి శ్రీనివాస్ లు రంపం మరియు జియా వైర్ తో అటవీ ప్రాంతంలో తిరుగుతుండగా తపాలపూర్ అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ నహీదా, బేస్ క్యాంప్ వాచర్స్ తో కలిసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తాళ్ల పేట రేంజ్ అధికారిని సుష్మారావు ఆధ్వర్యంలో వారిద్దరిని శుక్రవారం రోజున మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ రాజా మనోహర్ రెడ్డి ఎదుట హాజరు పరుచగా ల్,వారిని బైండోవర్ చేశారు. నిందితులు ఒక్కొక్కరికి రూపాయలు 50,000 పూచీకత్తు తో 6 నెలల కాలానికి సత్ప్రవర్తనతో కలిగి ఉంటామని బాండ్ పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సాగరిక, బీట్ అధికారులు సాయి శ్రీకాంత్ లో పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సత్కారం

- కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయాన్ని కేటాయించాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,



**మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శు క్రవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏఎస్ఐ రామస్వామి పెద్దపల్లి పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్ ఎస్. తిరుపతి పిసిఆర్ రామగుండం లను సిపి సత్కరించారు.అలాగే హోంగార్డ్ ఆఫీసర్ జక్కుల చందర్ రావు , ఎచ్.జి 260, హోంగార్డ్స్ ఆర్గనైజేషన్, మంచిర్యాల సబ్ యూనిట్ పరిధిలో 39 సంవత్సరాల నుంచి హోంగార్డ్స్ విధులు నిర్వహిస్తూ నేడు "పదవి విరమణ" పొందారు. వీరందరినీ పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారన్నారు . ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, ఇప్పటి నుంచి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# భారత దేశ తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

సిర్పూర్ (టి) అక్టోబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కౌటాల మండల ఎస్సై డి.చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి హెూం మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతిని పురస్క రించుకొని జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా టూ కే రన్ కార్యక్రమాన్ని నిర్వాహించడానికి అన్ని ఏర్పాట్లు చేయగా ఈ కార్య క్రమానికి సిఐ సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, యువత స్థానిక ప్రజలతో కలిసి టూ కే రన్ కార్యక్రమాన్ని నిర్వ హించారు.అనంతరం ఎస్సై డి. చంద్రశేఖర్ తో కలిసి సిఐ సంతోష్ కుమార్ మాట్లాడు తూ!జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా టు కే రన్ కార్యక్రమం నిర్వహించా రు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్స రం అక్టోబర్ 31న జాతీయ ఐక్య త దినోత్సవంగా జరుపుకుంటా మని తెలిపారు. భారతదేశ తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి ముఖ్య ఉద్దేశం దేశఐక్యత,సమగ్రత, సఖ్యత అనే విలువలను ప్రజల్లో నాటడమేనని అన్నారు.భారత దేశపు ఇనుపమనిషి, దేశ తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్ల భభాయ్ పటేల్ భారత స్వాతం త్ర్యం అనంతరం 560కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనంచేసి దేశఐక్యతకు పునాది వేసి పాటుపడాలని అన్నారు.దేశ సమగ్రత,సామాజిక సఖ్యతను బలపరుస్తాయని అన్నారు.ప్రతి పౌరుడు దేశ ఐక్యత,సమగ్రత పట్ల కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలైన ఐక్యత,సమగ్రత పట్ల నిబద్ధతతో కొనసాగాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో యువత,ప్రజలు,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# భారత దేశ తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

సిర్పూర్ (టి) అక్టోబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి హెూం మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయం తిని పురస్క రించుకొని జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా పోలీస్ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి పోలీస్ స్టేషన్ నుండి పెద్ద బండ గ్రామం వరకు టూ కే రన్ కార్యక్రమం నిర్వహించారు.అనం తరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ! జాతీయ ఐక్యతా కొరకు టు కే రన్ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశ తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి ముఖ్య ఉద్దేశం దేశ ఐక్యత,సమగ్రత, సఖ్యత అనే విలువలను ప్రజల్లో నాటడమేనని అన్నారు.భారత దేశపు ఇనుప మనిషి, దేశ తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్ల భభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్యం అనంతరం 560కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనంచేసి దేశఐక్యతకు పునాది వేసి పాటుపడాలని అన్నారు.దేశ సమగ్రత,సామాజిక సఖ్యతను బలపరుస్తాయని అన్నారు.ప్రతి పౌరుడు దేశ ఐక్యత,సమగ్రత పట్ల కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలైన ఐక్యత,సమగ్రత పట్ల నిబద్ధతతో కొనసాగాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో యువత,ప్రజలు,సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రగ్స్, గంజాయికి అలవాటు పడితే భవిష్యత్ అంధాకారంగా మారుతుంది

మంచిర్యాల ,31,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): డ్రగ్స్ నిర్మూలించేందుకు నిరంతర పోరాటం చేయాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపు నిచ్చారు .సామాజిక రుగ్మతలకు మూలకారణమైన గంజాయి, డ్రగ్స్ యువత బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో "ఎంజాయ్ పేరుతో గంజాయ్ వద్దు" అనే నినాదంతో మంచిర్యాల బస్ స్టాండ్ వద్ద శుక్రవారం రాత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు "ఎంజాయ్ పేరుతో గంజాయ్ వద్దు" అనే నినాదంతో 'బస్సు కళా జాత' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్ర 'మనిషి విలువలు, డ్రగ్స్ భారిన పడుతున్న విద్యార్థులు' ఆ కుటుంబ పరిస్థితులపైన ప్రదర్శించిన వీది నాటకం విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. డ్రగ్స్ సంబంధించి పలు గేయాలను ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించారు. డ్రగ్స్, గంజాయి పిలువని చెడు స్నేహితులని, ఈ వ్యసనాలు మనిషి శరీరాన్ని, మెదడును, మనసును నియంత్రిస్తాయని తెలిపారు. ఒక సారి డ్రగ్స్ అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని, ఆ వ్యవసం నుంచి బయటపడడం చాలా కష్టమని,



వ్యాసనాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర భాష,సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ సభ్యులు పల్లె నర్సింహ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాతను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కారదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు ,కలిందర్ అలీ ఖాన్,రేగుంట చంద్రశేఖర్,లింగం రవి,మిట్టపల్లి శ్రీనివాస్, మిరియాల రాజేశ్వర్ రావు, దాగం మల్లేష్,పూజారి రామన్న హాజరయ్యారు. ప్రజా నాట్య మండలి ఉపాధ్యక్షులు కె.లక్ష్మీనారాయణ , కె. ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి ఎ.రవి, కళాకారులు రాము, సైదులు, విజయ్, శ్యామ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# 2025నవంబర్ 23న ఉట్నూర్ లో నిర్వహించే ఆదివాసి ధర్మ యుద్ధం మహా సభను జయప్రదం చేయాలనిపిలుపు..

చింతలమానేపల్లి:అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్,లో ధర్మయుద్ధంబహిరంగ సభకు ఆదివాసులు పలు నినాదాలతో ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదం తో ఎస్టీ జాబితా నుండి లంబాడలను తొలిగించలానే,ఏకైక డిమాండ్ తో నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పేరిట,భారీ బహిరంగ సభకు ఆదివాసీ అన్ని సంఘాల సమన్వయ కర్త మెస్రం దుర్గు(జిల్లా మేడి)పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు తరలి రావాలని, ఆదిలాబాద్ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ గా పేరు పొందిందని, ఉట్నూర్ సభకు భారీ,అతి భారీగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయగలరని, ఈ సభకు అన్ని కుల సంఘాలు,ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కలిసి పని చేయాలనీ,ప్రకటిస్తూఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పేందోర్ దాదిరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సేడ్మకీ రామారావు, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగుపటేల్, ప్రదాన్ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయిక సుదర్శన్,అంద్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ముకడే విష్ణు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర



అధ్యక్షులు సీడం జంగు దేవ్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కనక గణేష్, జిల్లా రాయి సెంటర్ కోశాధికారి కారి మడావి ఆనంద్ రావు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు మేస్రం మానిక్ రావు,నైతం చిత్రు పటేల్ మత్తడి సర్మేడి పూర్క చిత్రు, తుడుందెబ్బ ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు ఆడ శ్రీ రం తుడుందెబ్బ నార్నూర్ మండల అధ్యక్షులు పెందోర్ త్రి మూర్తి, తుడుందెబ్బ ఉట్నూర్ మండల అధ్యక్షులు పెందోర్ మహేందర్,ఆదివాసీ విద్యార్థి సంఘం సిర్పొండ మండల అధ్యక్షులు మెస్రం మోతీరం,తుడుందెబ్బ నార్నూర్ మండల ఉపాధ్యక్షులుపూసం దేవరావు, జాండా రాయి సెంటర్ గితేదారి తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్నగర్ పట్నంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాతో పాటు పలు వీధుల్లో కుక్కల బెడద

సిర్పూర్ (టి) అక్టోబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం రాజీవ్ గాంధీ చౌక్ , ప్రజల సంచారించే ప్రధాన వీధిలో పట్నంతో పాటు మండలంలోని పలు విధులలో కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతుందని,శునకాలు ప్రజల్లో సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు మాత్రం శు నకాల నివారణకు చర్యలు చేపట్టడం లేదని సిపిఎం పార్టీ రైతు కార్మిక నియోజకవర్గ నాయకులు ముంజం ఆనంద్ కుమార్ ఆరోపించారు.కుక్కలు జన సమూహాల్లో సంచారిస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తూ గాయాలు చేస్తున్న అధికా రులు కానీ, ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోవడం లేదని ఇప్పటికే పట్నంలో చాలామందిని కుక్కలు గాయపరిచిన దాపుర పరిస్థితులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను శునకాల నుండి స రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులు పై ఉందని ఇప్పటికైనా అధికారులు భయ భ్రాంతులకు గురి చేస్తు గాయపరు స్తున్న కుక్కలను నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలని పట్ట ణ ప్రజలు కోరుకుంటున్నారు.

# సిర్పూర్(టి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి వరకు విధులు నిర్వహించిన మొహ మ్మద్ షోహేబ్ హుస్సేన్ పదవి విరమణ వేడుకలు

**సిర్పూర్ (టి) అక్టోబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు మొహమ్మద్ షోహేబ్ హుస్సేన్ ఈరోజు పదవి విరమణ పొందారు. వీరి పదవి విరమణ వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించిన హెడ్మాస్టర్ చింతల సదాశివుడు అనంతరం రిటైర్డ్ అయిన మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించి జ్ఞాపిక పీట అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.అనంతరం ఉపా ధ్యాయులతో కలిసి ప్రధానోపా ధ్యాయులు చింతల సదాశివుడు మాట్లాడుతూ! విరమణ అనేది ప్రతి ఒక్కరికి సహజమని ఏదో ఒక రోజు పదవి విరమణ ఉంటుందని అందులో భాగంగానే ఈరోజు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ మొహమ్మద్ శోహేబ్ హుస్సేన్ పదవి విరమణ చేశారని అన్నారు. నేటి వరకు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వ హించిన మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ తన వృత్తిని పారదర్శ కతతో జవాబుదారితనంతో తన జీవితాన్ని పిల్లలకు అంకితం చేస్తూ ఎనలేని సేవలు అందించా రని వారి సేవలను కొనియాడు తూ! ఈరోజు వారి పదవి



విరమ ణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అదేవిధంగావృత్తినే దైవంగా భావించి, వృత్తి ధర్మాన్ని త్రికరణ శుద్ధిగా పాటించి,నీతి నిజాయి తీగా,సేవా తత్పరతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, తేదీ 31-10-2025 రోజున పదవి విరమణ పొందుతున్న సిర్పూర్ (టి) జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు మొహమ్మద్ షోహేబ్ హుస్సేన్ హార్దిక పదవి విరమణ శుభా కాంక్షలు, ప్రస్తుతం మాతో పాటు విధులు నిర్వహిస్తున్న షోహేబ్ హుస్సేన్ మా పాఠశాల నుండి వెళ్లిపోవడం బాధాకరమని, మా నుండి పదవి విరమణ చేసి వెళ్ళిపోతున్న వీరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 31 ,( ప్రజాజ్యోతి ):** ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ అన్నారు. శుక్రవారం కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. పలు సూచికలలో వంద శాతం పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలను నిరంతరం ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు




మార్గనిర్దేశం చేయాలని వివరించారు. విద్య, వైద్యం, పోషక లోపాల నిర్మూలన, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలలో మెరుగైన ప్రగతిని సాధించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి అంబాజీ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 31 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలన్నారు. సుందరీకరణ పనులు చేపట్టి, మరుగుదొడ్లు, పెయింటింగ్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాలలో గుర్తింపు పొందిన జిల్లాకు చెందిన ప్రముఖులతో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమ ప్రచారానికి సంబంధించి వీడియోలను రూపొందించాలని వివరించారు. జిల్లా ప్రజల నుంచి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం నిర్వహణ గురించి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానించాలని సూచించారు. సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ,ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు సకాలంలో ఇల్లు కట్టుకోవాలని సహకరిస్తున్న సిర్పూర్ (టి)ఎంపీడీఓ,పి. సత్యనారాయణ

**సిర్పూర్ (టి) అక్టోబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)కేంద్రంలోని గ్రామపం చాయతీ పరిధిలోని శివపూర్ పాతడ్లగూడ ఇందిరమ్మ ఇండ్లు పనులను పంచాయతీ కార్యదర్శి తిరుపతి తో కలిసి సందర్శించా రు. పరిశీలించిన అనంతరం ఎంపీడీఓ పి. సత్యనారాయణ మాట్లాడుతూ! ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. లేనిచో ఇందిరమ్మ ఇండ్లు రద్దు అవుతాయని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మ గౌరవంతో నివసించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంద్ర మా ఇంటి మందులు చేసి మం జూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రొసీడింగ్ కాపీలు అందజేసిందని ప్రెసిడెంట్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు సకాలంలో ఇండ్లు నిర్మించుకోవడానికి కృషి చేసుకో వాలని అర్హి లబ్ధిదారులను ఎంపీ డీఓ పి.సత్యనారాయణ మోటివే షన్ చేశారు. తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం నిరుపేదలు ఆత్మగౌరవంతో నివసించడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారం భించి పారదర్శకతతో అమలు పరుస్తుందని ఇట్టి అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వినియోగించుకోని సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసుకోవాలని కోరారు.లేకుంటే పెద్దవతాయని అన్నారు.మిగిలి ఉన్న నిర్మాణ పనులను వేగవం తం చేయాలని లబ్ధిదారులను కోరారు.కార్యక్రమంలో ,సిర్పూర్ (టి) మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ తిరుపతి పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్

**సిర్పూర్ (టి) అక్టోబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్:** రాష్ట్రం హైదరాబాద్ జిల్లా జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ లో కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ప్రచారం నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదవాడి పక్షం సామాన్యుడి నేస్తం ప్రతి గడపకు సంక్షేమాన్ని ప్రతి మోహంలో సం తోషాన్ని నింపడమే ప్రజా పభు త్వం ముఖ్య ధ్యేయం అని అన్నారు.బస్తీ బాధలు తెలిసిన మన నవీన్ యాదవ్కే ఓటేద్దాం మన బతుకులు మార్చే కాంగ్రెస్ పార్టీనే గెలిపించుకుందాం అని ప్రచారం చేశారు.నవీన్ యాదవ్కు ఒక అవకాశం ఇచ్చి మీ అమూ ల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపైతో వేసి ఆదరించా లని ఓటర్లను కోరిన ఎమ్మెల్సీ దండేవిఠల్ ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి





**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ) :** విధి నిర్వహణలోప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల స్వస్మరణ వారోత్సవాల సందర్భంగా ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ శుక్రవారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ చౌక్ విద్యానగర్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీలో ఎస్పీ ఎమ్మెల్యేలు పాదయాత్రన కొవ్వొత్తులు పట్టుకొని పాల్గొనగా అధిక సంఖ్యలో పట్టణ యువజనలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆయా పార్టీల తాజా మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని అట్టహాసంగా విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల తో పాటు అతిథిగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో పాటు ఏఎస్పీ రాజేష్ మీనా కడ%శీ%. ఎస్ ఐ సాయికిరణ్ పెంబి హనుమాడ్లు దస్తురాబాద్ సాయికుమార్ ఎస్సైలు మహిళా ఎస్సై జ్యోతి మణి ర్యాలీలో పాల్గొన్నారు సందర్భంగా ఎం ఎల్ ఎ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ప్రస్తుత నిర్మల్ జిల్లా ఖానాపూర్ సర్కిల్ ప్రాంతంలోని తీవ్రవాదుల ఎదురు కాల్పులు దాడులు బాంబు బ్లాస్టింగ్ లాంటి దుర్ఘటనలో 20 మంది వివిధ కేటగిరీలకు చెందిన పోలీసులు అశువులు బాసిన దురదృష్టకరమని వారి సేవలు త్యాగం స్థిర స్థాయిగా నిలిచి ఉన్నాయని విద్యానగర్ నుంచి ర్యాలీ పోలీస్ స్టేషన్ చేరుకొని అక్కడ నిర్మించిన అమరవీరుల స్థూపానికి ఘనంగా పుష్పగుచ్చాలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తో పాటు ఎస్పి రాజేష్ మీనన్లు ఉన్నారు

### ర్యాలీలో పాల్గొన్న ఖానాపూర్ వాసులకు అభినందనలు ఎస్పీ జానకి షర్మిల వెల్లడి

శుక్రవారం రాత్రి పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసులు ఏర్పాటుచేసిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఖానాపూర్ పట్టణవాసులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు శాంతి భద్రతలతో విధి నిర్వహణలో పోలీసులు ప్రజలతో మమేకమై మెలుగుతున్న తీరుకు ఈ ర్యాలీ నిదర్శనం అని ఎస్పీ జానకి షర్మిల కొనియాడారు అనంతరం ఉదయం నిర్వహించిన టుకే రన్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఆరుగురిలో ముగ్గురు వివిధ పాఠశాలల విద్యార్థులు విద్యార్థినిలు ఎస్పీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా షీల్డ్ లను బహుకరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం హిందు ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రి రాజ్యం సురేష్ బిజెపి నాయకులు పడాల రాజశేఖర్ పంచముఖ హనుమాన్ అధ్యక్షులు జితేందర్ జన్నారం శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దయానంద్ నిమ్మల రమేష్ కావలి సంతోష్ అశోక్ రెడ్డి కడాల గంగా నరసయ్య రిటైర్డ్ ఆర్మీ షౌకత్ పాషా పరమి సురేష్ కాజా మధురె సత్యనారాయణ జి,కిషన్ రెడ్డి అమంద శ్రీనివాస్ తో పాటు పార్టీలత కతితంగా పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతానికి శిక్షణ



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి):** స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు, మండల స మాఖ్యలు ఆర్థికంగా బలోపే తం చెంద డానికి ప్రత్యేక శిక్షణ నిర్వహించినట్లు రాష్ట్ర సంస్థా గత నిర్మాణం రాష్ట్ర సీఆర్పీలు టి. ప్రమీల, టి.పద్మ పేర్కొన్నా రు. శుక్రవారం అదిలాబాద్ జి ల్లా ఉట్నూరు మండల కేంద్రం లోని వెలుగు తల్లి మండల మ హిళా సమాఖ్య అధ్యక్షురా లు మండల సమాఖ్య సమా వేశం లో వారు మాట్లాడారు. స్వ యం సహాయక సంఘాలు గ్రా మ సంఘాలు బలోపేతం కా వాలంటే తీసుకోవలసిన జాగ్ర త్తలపై వివరించారు. ప్రతి స్వ యం సహాయక సంఘానికి పంచ సూత్రాల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ప్రతి సంఘం ప్రతినెల క్రమం తప్ప కుండా సమావేశం నిర్వహించు కోవాలని, ప్రతి నెల పొదుపు చేయాలని, తీసుకున్న అప్పుని ప్రతి నెల సంఘం సమావేశం లో చెల్లించాలని, చెల్లించిన అ ప్పుని తిరిగి అవసరమైన వారి కి అంతర్గత అప్పులుగా ఇవ్వా లని అన్నారు.సమావేశంలోనే పుస్తక నిర్వహణ చేపట్టాలని, వీటినే పంచ సూత్రాలని ఉం డాలని అన్నారు. మనిషి బ్రతకడానికి గుండె ఎంత అవసర మో ఒక మంచి సంఘంగా గు ర్తింపు పొందడానికి పంచ సూ త్రాలు అంతే అవసరమని అ న్నారు. సంఘాలు సమావేశా లు ఏ విధంగా నిర్వ హించుకో వాలని, ప్రార్థన పరిచయాలు హాజరు ఎజెండా అంశాల పై వివరించారు. గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాల కట్టుబాట్లపై నిర్ణయాలు తీసుకోవాలని, గ్రా మ సంఘాలలో పాలక వర్గాల సభ్యుల విధులు బాధ్యతలను వివరించారు. సంఘంలోని స భ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలంటే బ్యాంకు నుంచి తీ సుకుంటున్న బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, పి ఎం ఎఫ్ ఎం ఈ, పి ఎం ఈ జి పి, ఈ ఐ ఎఫ్, ముద్రా రుణాల తో ఆదాయం వచ్చే ఆక్టివిటీని పెట్టుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. తక్కువ ప్రీ మియంతో కేంద్ర ప్రభుత్వం మ హిళా సంఘాల కోసం ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన బీమా పథకంలో కేవ లం 436 రూపాయలతో పి ఎం జె జె బి వై భీమా పథకాలలో చేరి ప్రతి ఒక్క సంఘం సభ్యు రాలు ఆర్థిక భద్రత కోసం పై ఇ న్సూరెన్స్ పథకాలలో చేరాలని అన్నారు. సంఘంలో ఉన్న ప్రతి మహిళకు రాష్ట్ర ప్రభు త్వం రెండు లక్షల వరకు రుణ బీమా సదుపాయం కల్పిం చిందని అన్నారు.



# నేటి నుంచి ఖానాపూర్ లో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాలు

**ఖానాపూర్ అక్టోబర్ 31( ప్రజా జ్యోతి)** కలియుగ దైవం శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో నేటి నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగడ్డ రాజన్న కార్యదర్శి తిరుమలకానున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న కార్యదర్శి నిమ్మల రమేష్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలు తెలిపారు వేద పండితులు యాగ్నికులు చక్రపాణి వాసుదేవా చారి ఆధ్వర్యంలో అర్చకులు నరసింహమూర్తి అర్చకులునిమ్మ గడ్డ సందీప్ శర్మ లచే కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారునవంబర్ 1నుంచి 6వరకు మొదటి రోజు శనివారం ఉదయం పుణ్యవచనం అంకురార్పణ సాయంత్రం కులాలదేవత స్థాపన తీర్థ ప్రసాదాల వితరణ రెండు నాతక్కాల పూజలు గరుడ పెళ్లి స్వామివారి కళ్యాణం అనంతరం మధ్యాహ్నం అన్న దానం 3న యజ్ఞం బలిహరణ కుంకుమార్చన4న మంగళవారం నిత్యాహ్వానం మహాలక్ష్మి సుదర్శన యజ్ఞం మంత్రాపుష్పం తీర్తప్రసాదాలు సాయంత్రం ముత్తయుదళచే దీపారాధన నిత్యవిది బలిహరణ తీర్థ ప్రసాదాలు 5న జాతర రథోత్సవం ఐదు నా బుధవారం నిత్య పూజ స్వామి వారి దివ్య అలంకరణ లడ్డు వేలం అనంతరం సాయంత్రం స్వామివారి ఊరేగింపు రథోత్సవం ఆకాశదీపం చివరి రోజు 6గురువారం పూర్ణాహుతి నాగవల్లి నిత్య పూజ తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగుస్తుందని ఆలయ కమిటీ ప్రకటనలు తెలిపింది ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరింది

# ఏక్తా దివాస్ 2కె రన్ లో పాల్గొన్న పోలీసులు యువకులు నాయకులు విద్యార్థులు

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)** స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన రూప శిల్పి 562 సంస్థానాల విలీనంతో విశాల భారతావనిని ఆవిష్కరించిన రాజకీయ దురంధరుడు స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హెూంమంత్రి, సమాచార ప్రసార శాఖ మంత్రి , ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలో పోలీసులు, నాయకులు, యువకులు, విద్యార్థులు ఏక్తా దివాస్ లో పాల్గొని ఉదయం 6 గంటలకు తహసిల్దార్ కార్యాలయం నుండి చామనపల్లి వరకు 2%ని% రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, రజనీకాంత్, సుంకరి సురేష్, ఓస మల్లేష్, సాయందర్, భూమన్న, అశోక్, రాజు, శ్రీకాంత్, లక్ష్మి రాజ్యం, గంగాధర్, శంకర్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ నారాయణరెడ్డి, పీసీలు గంగాధర్, నరేష్, సిరాన్, సంతోష్, మహిళా పీసీలు ప్రతిభ, పల్లవి, రుచిత, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 31 ,( ప్రజాజ్యోతి ):** ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళ మైనార్టీ యోజన పథకానికి సంబంధించి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఈ పథకం కింద ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకం అమలు ద్వారా మైనారిటీ వర్గాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించి, మహిళల అభివృద్ధికి




దోహదపడుతుందని తెలిపారు. అలాగే పెంబి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కింద ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కుమనిషికి ఘన నివాళి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) :** ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలువబడే సర్దార్ వల్లభా య్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఇందిరా ప్రియ దర్శిని స్టేడియం వద్ద ఉదయం ఆరు గంటలకు జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఆదేశాల మేర కు 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ ప రుగును జెండా ఊపి ప్రారంభిం చారు. మొదటగా అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా, అదన పు ఎస్పీ ఆపరేషన్ బి సురేంద ర్ రావు దేశం ఐక్యతగా ఉండ డానికి సర్దార్ వల్లభాయ్ పటే ల్ చేసిన సేవలను కొనియాడా రు. అనంతరం ముఖ్య అతిథి ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్ మాట్లాడుతూ దేశ ఐ క్యత శక్తి , సమగ్రతను కాపాడే కర్తవ్యాన్ని మరోసారి నిబద్ధత తో కొనసాగించేందుకు పోలీసు వ్యవస్థ తమ సంకల్పాన్ని పున రుద్ఘాటించిందని, ప్రజలు ఐక్య త శక్తిని విశ్వసించి, శాంతియు త సమాజాన్ని నిలబెట్టడంలో పోలీసులతో పాటు సహకరిం చాలని కోరారు. దేశ సమగ్రత ఐక్యతను, కాపాడడానికి కృషి చేసిన సర్దార్ వల్లభభాయ్ పటే ల్ జయంతి జాతీయ సమైక్య త దినోత్సవం పేరుతో నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం యూనిటీ డేలి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150 వ జయం తి కార్యక్రమాన్ని పురస్కరించు కొని శుక్రవారం జిల్లా కేంద్రంలో 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యువ త, విద్యా ర్థులు, పోలీసు అధి కారులకు అభినందనలు తెలి పారు. దేశ సమగ్రతను సర్దార్ వల్లభభాయ్ పటేల్ కాపాడ డానికి తన వంతు కృషి చేస్తూ స్వాతంత్ర భారతదేశానికి ఒక దాటిపై తీసుకువచ్చి భారతదే శ నిర్మాణానికి కృషి




చేసిన వ్య క్తి అని కొనియాడారు. పోలీసు వ్యవస్థ సైతం స్వాతంత్ర భార తదేశాన్ని శాంతిభద్రతల పరిర క్షణలో కాపాడుతూ నిరంతరం ప్రజాసేవలో పాల్గొం టుందని తెలిపారు. ఉదయం 6 గంటల కు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో ప్రారంభమైన ప రుగు పట్టణంలోని ప్రధాన కూ డళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా, ఎన్టీ ఆర్ చౌక్, వినాయక చౌక్, నే తాజీ చౌక్, అంబేద్కర్ చౌక్, వరకు కొనసాగి తిరిగి అదే మా ర్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంకు చేరుకుంది. విజేత లుగా నిలిచిన మొదటి 20 మంది పురుషులకు, ఐదుగు రు మహిళలకు ప్రశంసా పత్రా లను అందజేసి ప్రోత్సహించా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, డివైఎస్ఓ, పట్టణ సిఐ లు రిజర్వు ఇన్స్పెక్టర్లు రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.











# వర్షంతో తడిసిన ధాన్యంతో నష్టపోతున్న రైతాంగం

**వెంటనే కొనుగోలు చేయాలి బి ఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)** రేయఅనకా పగలనక కష్టించి పండించిన రైతుకు ఇబ్బందులు తప్పడం లేదని ఖానాపూర్ పట్టణంలోని మార్కెట్ యాడ్ ప్రాంగణంలో ఆరబోసిన వరి ధాన్యం మొక్కజొన్న తడిసి ముద్దయిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బి ఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యన్ని పరిశీలించారు అరుగాలలు పండించిన పంటకు కోతులుతో,పందులతో,యూరియా తో కష్టలు జరుగుతున్న పట్టించుకోవడం లేదనిఅన్నారు మార్కెట్ యార్డు ప్లాట్ ఫామ్ సరిగా లేదని పోసిన వడ్లు కొట్టుకపోతున్నాయని. వర్షం తో రైతులు పూర్తిగ నష్టపోతున్న దృశ్య ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోని న్యాయం చేయాలని బి ఆర్ఎస్ నాయకులు రాథోడ్ రాము నాయక్ రాజ గంగన్న గౌరీకర్ రాజు కొక్కుల ప్రదీప్ మాజీ ఎంపీపీ కాజా మొయినుద్దీన్ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా జ్యోతి"కి స్పందన

# మురికి కాలువలో పడ్డ ట్రాన్స్ఫార్మర్ తిరిగి బిగించిన విద్యుత్ శాఖ అధికారులు.

**బజార్ హత్నూర్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)::**సోనాలలో నిన్న గురువారం అధిక వర్షపాతం వల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సోనాల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వర్షం దెబ్బ కు కూలి పోయిందని, సోనాల పాత పట్టణం ఏరియా లో విద్యుత్ అంతరాయం ఏర్పడిన విషయం శుక్రవారం రోజు "ప్రజా జ్యోతి 'దినపత్రిక లో సోనాలలో వర్షం దెబ్బకు కూలిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, కరెంటు కు అంతరాయం "అనే శీర్షికతో ప్రచురణకు గురి అయినది. దీనికి స్పందించిన విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పవార్ లక్ష్మణ్ అధ్వర్యంలో శుక్రవారం రోజు ట్రాన్స్ఫర్ ను పునరుద్ధరణ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంటు సరఫరా నిలిచి పోకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తాత్కాలికంగా ట్రాక్టర్ ట్రాలీలో ఉంచి విద్యుత్ సరఫరా చేశారు. గద్దె నిర్మాణం త్వరగా పూర్తి చేసి గద్దె మీద ఉంచనున్నారు. ఈ కార్య క్రమంలో ఎల్ ఐ పవార్ లక్ష్మణ్,ఏఎల్ఎం ప్రణీత్, మోహన్ , నర్సయ్య, సంతోష్, గద్దెనిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

